ఆంధ్రజ్యోతి

20 మేడ్చల్

ఆదివారం 30 జూలై 2017





విద్యార్థులకు ఉత్తమ
విద్యాబోధన చేస్తోందని
సీఎం ప్రశంసల జల్లు

మూడేళ్ల ఎల్ఎల్బీ
కోర్సును ప్రారంభించాలి

కాన్వొకేషన్లో సీఎం కేసీఆర్



# 'నల్సార్' సహకారం

'నల్సార్' ప్రభుత్వానికి ఇస్తున్న సహకారం ప్రశంసనీయం, ఎంతో గొప్పదని ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు పొగిడారు. శనివారం సాయంత్రం శామీర్పేటలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేష్రంగనాథన్ అధ్యక్షతన నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయ 15వ స్నాతకోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన సీఎం కేసీఆర్ స్నాతకోత్సవ ఉపన్యాసం చేశారు. న్యాయ విద్యా బోధనలో దేశంలోనే నల్సార్ విద్యార్థులకు నాణ్యమైన, ఉత్తమ విద్యా బోధన చేస్తోందని, న్యాయమేధావులుగా తీర్చిదిద్దుతోందని సీఎం






## ఉల్లాసంగా..
# ఉత్సాహంగా..

నల్సార్ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం శనివారం ఉల్లాసంగా సాగింది. డిగ్రీలు పూర్తి చేసిన విద్యార్థులకు ముఖ్యమంత్రి కేసీఆర్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పట్టాలను ప్రదానం చేశారు. స్నాతకోత్సవ అనంతరం విద్యార్థులు తమ క్యాప్‌లను గాల్లోకి ఎగరేసి ఆనందాన్ని పంచుకున్నారు.




స్నాతకోత్సవంలో పాల్గొన్న సీఎం కేసీఆర్



స్నాతకోత్సవానికి హాజరైన విద్యార్థులు, పేరెంట్స్



సాధించిన పతకాలను చూపుతున్న విద్యార్థులు



సెల్ఫీలు దిగుతున్న యువతులు



పట్టా తీసుకున్న విద్యార్థిని ఫొటో తీస్తున్న పోలీస్ అధికారి

ఆదివారం
30•07•2017

హైదరాబాద్
• వెల.6 రూ.

నమస్తే



శనివారం హైదరాబాద్‌లో నల్సార్ యూనివర్సిటీ 15వ స్నాతకోత్సవంలో 13 బంగారు పతకాలు సాధించిన రాహుల్ మహంతిని అభినందిస్తున్న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు.

# తెలంగాణ ప్రగతికి నల్సార్ సహకరించాలి

## రాష్ట్రస్థాయిలో మూడేండ్ల ఎల్‌ఎల్‌బీ కోర్సును ప్రారంభించండి

## త్వరలో శామీర్‌పేటలో 22 ఎకరాల భూమి.. ఎర్రమంజిల్ భవనం మరమ్మతులకు నిధులు

## నల్సార్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు

వర్సిటీలో స్నాతకోపన్యాసం చేసిన తొలి సీఎంగా ఘనత

4

# నల్సార్ సహకారం ప్రశంసనీయం




లాండ్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సీఎం, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేష్‌రంగనాథన్

**విద్యార్థులకు ఉత్తమ విద్యాబోధన చేస్తోందని**
**సీఎం ప్రశంసల జల్లు**
**మూడేళ్ల ఎల్ఎల్‌బీ కోర్సును ప్రారంభించాలి**
**కాన్వొకేషన్‌లో సీఎం కేసీఆర్**

**శామీర్‌పేట :** నల్సార్ ప్రభుత్వానికి ఇస్తున్న సహకారం ప్రశంసనీయం, ఎంతో గొప్పదని సీఎం కేసీఆర్ పొగిడారు. శనివారం సాయంత్రం శామీర్‌పేట పరిధిలో చాన్స్‌లర్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేష్‌రంగనాథన్ అధ్యక్షతన నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయ 15వ స్నాతకోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీఎం కేసీఆర్ నల్సార్ స్నాతకోత్సవ ఉపన్యాసం చేశారు. నల్సార్ విద్యార్థులకు నాణ్యమైన, ఉత్తమ విద్య బోధన చేస్తోందని గొప్ప, గొప్ప న్యాయమేధావులుగా తీర్చిదిద్దుతున్నట్లు సీఎం కేసీఆర్ ప్రశంసల జల్లు కురిపించారు. తెలంగాణ ప్రభుత్వానికి నల్సార్ ఎంతగానో సహకారమందిస్తోందని సీఎం అభినందించారు. ప్రభుత్వానికి ముందు, ముందు మరింత సహకారం అందించాలని సీఎం కోరారు. నల్సార్‌లో మూడేళ్ల ఎల్ఎల్‌బీ కోర్సును ప్రారంభించి దాంట్లో 50 శాతం సీట్లు తెలంగాణ ప్రాంత వాసులకు కేటాయించాలని సీఎం కోరారు. ఈ కోర్సును నల్సార్ చేపడితే రాష్ట్ర ప్రభుత్వం తరుపున పూర్తి సహకారం అందిస్తాం అని సీఎం ప్రకటించారు. నల్సార్ ముందున్న 22 ఎకరాల జుడీషియల్ అకాడమీ స్థలాన్ని నల్సార్‌కు అప్పగించనున్నట్లు సీఎం ప్రకటించారు. న్యాయవిద్య అభివృద్ధికి తెలంగాణలోని న్యాయ అవసరాల్లో సామాన్యులకు సహకరించి దేశంలోనే నల్సార్ ప్రపంచస్థాయిలో పేరు ప్రఖ్యాతులను సాధించాలని సీఎం కేసీర్ ఆకాంక్షించారు. నల్సార్ వైస్ చాన్స్‌లర్ ఫైజాన్‌ముస్తాఫా మాట్లాడుతూ రాష్ట్రంలో నల్సార్ ఇతోదికంగా పని చేస్తోందని సీఎం నల్సార్‌కు సహకారం అందిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు డీజీపీ క్రిష్ణప్రసాద్, నల్సార్ విద్యార్థుల తల్లిదండ్రులు, పలువురు న్యాయమూర్తులు, ప్రముఖ న్యాయవాదులు, ఎంపీ చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఎంపీపీ చంద్రశేఖర్, సర్పంచ్ కిషోర్‌యాదవ్, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు విష్ణు, తదితర నాయకులు ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.



సాధించిన మెడల్స్‌తో ఉత్సాహంగా విద్యార్థులు

### ఉత్సాహంగా స్నాతకోత్సవం

**కేరింతలతో టోపీలను ఎగరవేసిన**
**న్యాయశాస్త్ర పట్టభద్రులు**

శామీర్‌పేట పరిధిలోని నల్సార్ న్యాయ విశ్వ విద్యాలయంలోని ఆడిటోరియంలో శనివారం 15వ స్నాతకోత్సవం అట్టహాసంగా, ఉత్సాహంగా జరిగింది. కాగా సాయంత్రం 4 గంటలకు నల్సార్ చాన్స్‌లర్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేష్ రంగనాధన్, వైస్ చాన్స్‌లర్ డాక్టర్ ఫైజాన్‌ముస్తాఫా ఆధ్వర్యంలో కార్యక్రమం ప్రారంభమయింది. కాగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం కేసీఆర్ విచ్చేశారు.

**సీఎం కేసీఆర్‌కు ఘనస్వాగతం**

స్నాతకోత్సవానికి విచ్చేసిన సీఎం కేసీఆర్, ప్రధాన న్యాయమూర్తి రమేష్ రంగనాధన్‌కు నల్సార్ వైస్ చాన్సులర్‌డాక్టర్ ఫైజాన్‌ముస్తాఫా, అధ్యాపకులు, విద్యార్థులు బ్యాండ్ మేళాలతో ఘన స్వాగతం పలికారు.

**ఉత్సాహంగా పట్టాలను అందుకున్న విద్యార్థులు**

నల్సర్‌లో న్యాయశాస్త్ర విద్యను పూర్తి చేసిన 406 మంది విద్యార్థుల్లో స్నాతకోత్సవంలో 216 మందికి నల్సర్ చాన్స్‌లర్ జస్టీస్ రమేష్ రంగనాధన్ పట్టాలను ప్రదానం చేశారు. పీహెచ్‌డీలో ఇద్దరు, ఎల్ఎల్ఎంలో 42, మాస్టర్స్ డిగ్రీ ఇన్‌టెక్నిషియన్ అండ్ బిజినెస్ లలో ఇద్దరికి, ఎంబీఎలో 13, బీఎ ఎల్ఎల్‌బి హనర్స్‌లో 38, పిజీ డిప్లమా ఇన్ పెటెంట్‌లో 31, సైబర్‌లలో 14, మీడియా లా లో 2, ఇతర డిగ్రీలో కలిసి మొత్తం 216 మంది విద్యార్థులకు నల్సర్ చాన్స్‌లర్, సీఎం కేసీఆర్ పట్టాలను ప్రదానం చేశారు.

**ప్రతిభ చాటిన విద్యార్థులకు బంగారు పతకాలను ప్రదానం చేసిన సీఎం**

కాగా నల్సర్‌లో 2016- 17 అకడమిక్ ఇయర్‌లో 28 విద్యార్థులు న్యాయశాస్త్ర విద్యలో పలు డిగ్రీ కోర్సుల్లో అత్యుత్తమ, ఉత్తమ ప్రతిభను సాధించారు. వీరికి సీఎం కేసీఆర్, నల్సర్ చాన్స్‌లర్ జస్టీస్ రమేష్‌రంగనాధన్, ఇతర న్యాయమూర్తులు బంగారు పతకాలను ప్రదానం చేశారు. కాగా వీరిలో నల్సర్‌లో బీఎ ఎల్ఎల్ఎం హనర్స్ కోర్సును పూర్తి చేసిన ఒరిస్సా రాష్ట్రానికి చెందిన రాహుల్ మహంతి అనే విద్యార్థి అత్యదికంగా 13 బంగారు పతకాలను, ద్వితీయ స్థానంలో శ్రీనాద్‌కెమ్‌క అనే విద్యార్థిని సీఎం కేసీఆర్ అభినందిస్తూ ఐదు బంగారు పతకాలను ప్రదానం చేశారు. కాగా స్నాతకోత్సవం ముగిసిన అనంతరం నల్సర్ ఆడిటోరియం ముందు పట్టాలను అందుకున్న న్యాయశాస్త్ర విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పట్టలేని ఆనందోత్సాహాలతో, కేరింతలతో కన్వెన్షన్ టోపీలను పైకి ఎగురవేశారు.

నమస్తే తెలంగాణ
హైదరాబాద్
ఆదివారం 30 జూలై 2017



కోర్టు తాత్కాలిక



వేడుకకు హాజరైన విద్యార్థులు

# కరించాలి

బీఎస్‌రెడ్డి, ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, ఎంపీపీల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బీ చంద్రశేఖర్‌యాదవ్, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ భాస్కర్‌యాదవ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విష్ణుగౌడ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు తదితరులు పాల్గొన్నారు.

**బంగారు పతకాలు.. చదువు పట్టాలు**

**శామీర్‌పేట:** స్నాతకోత్సవం సందర్భంగా వర్సిటీలో న్యాయవిద్యలో ప్రతిభకనబర్చిన విద్యార్థులకు ముఖ్యమంత్రి కేసీఆర్ చేతులమీదుగా బంగారు పతకాలను అందజేశారు. పీహెచ్‌డీ, ఎల్ఎల్‌ఎం, ఎంబీఏ, బీఏ, ఎల్ఎల్‌బీ, పీజీ డిప్లొమా ఇన్ పేటెంట్ లా, పీజీ డిప్లొమా ఇన్ సైబర్ లా, పీజీ డిప్లొమా ఇన్ మీడియా లా, పీజీ డిప్లొమా ఇన్ ఇంటర్నేషనల్ హ్యూమన్ లా, పీజీ డిప్లొమా ఇన్ ఏవియేషన్ లా, ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ మేనేజ్‌మెంట్, మాస్టర్స్ డిగ్రీ ఇన్ ట్యాక్సేషన్ అండ్ బిజినెస్ లా, మాస్టర్స్ డిగ్రీ ఇన్ ఏవియేషన్ లా అండ్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ మేనేజ్‌మెంట్ లా, మాస్టర్స్ డిగ్రీ ఇన్ స్పేస్ లా అండ్ టెలికమ్యూనికేషన్ లా కోర్సుల్లో పట్టభద్రులైన 216 మందికి వర్సిటీ చాన్స్‌లర్ రమేశ్ రంగనాథన్ పట్టాలు పంపిణీచేశారు. 8 మంది విద్యార్థులు 48 బంగారు పతకాలు సాధించారు. వర్సిటీకి చెందిన రాహుల్ మహంతి అనే విద్యార్థి 13 బంగారు పతకాలను సాధించగా, శ్రీనాథ్ ఏ కేమ్కా, ప్రాణహిత శ్రీనివాస్ ఐదేసి చొప్పున బంగారు పతకాలు సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి రిజిస్ట్రార్ వీ బాలకిష్టారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

**కష్టపడితే అన్నీ సాధ్యమే: రాహుల్ మహంతి, విద్యార్థి**

నల్సార్‌లో పట్టభద్రుడిగా పట్టాను పొందడం ఒకెత్తయితే, తెలంగాణ సీఎం కేసీఆర్ చేతుల మీదుగా బంగారు పతకాలు అందుకోవడం చాలా సంతోషంగా ఉంది. నా ఆనందానికి అవధులు లేవు. కష్టపడి పనిచేస్తే సాధించలేనిది ఏదీ ఉండదని నా నమ్మకం. కష్టపడి పోటీ పరీక్షల్లో పాల్గొని 13 బంగారు పతకాలను సొంతం చేసుకున్నా.

## నల్సార్ వర్సిటీకి ముఖ్యమంత్రి ప్రతిపాదనలు.. హామీలు

- జాతీయ, అంతర్జాతీయ విద్యార్థులకు న్యాయవిద్య బోధన, రీసెర్చ్ అంశాల్లో అగ్రగామిగా ఉన్న నల్సార్ యూనివర్సిటీ.. సామాజిక బాధ్యతలో భాగంగా తెలంగాణ రాష్ట్రం న్యాయరంగంలో అభివృద్ధి సాధించేలా సహకరించాలి.
- వర్సిటీ ఆధ్వర్యంలో తెలంగాణ విద్యార్థులకు 50 శాతం సీట్లు ఇచ్చేలా, రాష్ట్రస్థాయిలో మూడేండ్ల లా (ఎల్ఎల్‌బీ) కోర్సును ప్రారంభించాలి. ఈ కోర్సు నిర్వహణకు అయ్యే ఆర్థికభారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించడానికి సిద్ధంగా ఉన్నది.
- జాతీయస్థాయి న్యాయవిశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో కోర్సు ప్రారంభించిన ఘనత హైదరాబాద్ నల్సార్ యూనివర్సిటీకే దక్కుతుంది.
- రాష్ట్రంలోని న్యాయవాదులు తమ వృత్తిపరమైన మెళకువలు, నైపుణ్యం పెంచుకునేలా శిక్షణ కార్యక్రమాలను వర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించాలి.
- స్వల్పకాలిక కోర్సుల వంటి కార్యక్రమాలతో 'బార్ ఎట్ లా'ను ఏర్పాటుచేసి శిక్షణ ఇచ్చే కార్యక్రమం తెలంగాణలోనే ప్రారంభంకావాలి.
- న్యాయమూర్తులు, న్యాయాధికారులకు మాత్రమే ప్రస్తుతం జ్యుడీషియల్ అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నారు. దేశంలో న్యాయవాదులకు వృత్తి నైపుణ్యంపై శిక్షణ కార్యక్రమాలు లేవు. ఇలాంటి కార్యక్రమాలతో దేశానికి మేలు జరుగుతుంది.
- ఇదే విధానంలో సివిల్ జడ్జీలు, జుడిషియల్ సర్వీసెస్ పరీక్షల కోసం నల్సార్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో కోచింగ్ ఇవ్వాలి. శిక్షణ తరగతుల నిర్వహణకు ఇటీవల నగరంలో ఎర్రమంజిల్‌లో నల్సార్ యూనివర్సిటీకి కేటాయించిన భవనాన్ని ఉపయోగించుకోవాలి. ఈ భవనం మరమ్మతులు, ఇతర మౌలిక వసతుల కోసం నిధులను తక్షణమే కేటాయిస్తాం.
- రాష్ట్ర ప్రజల భూమికి సంబంధించిన వివాదాలు, ఇతర న్యాయపరమైన అంశాలపై న్యాయసహాయ కేంద్రాలు (లీగల్ క్లినిక్స్) ఏర్పాటుచేయాలి. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం సాయం అందిస్తుందని సీఎం హామీ ఇచ్చారు.

ఆదివారం జులై 30, 2017 ఈనాడు

# 'బంగారు తెలంగాణ'కు న్యాయ మార్గం

- 50 శాతం సీట్లు రాష్ట్రానికి కేటాయించేలా ఎల్ఎల్బీ
- పూర్తి ఆర్థిక సహకారం రాష్ట్ర ప్రభుత్వానిదే
- దేశంలో తొలి బార్ ఎట్ లాను ప్రారంభించాలి
- 22 ఎకరాల స్థల కేటాయింపునకు సంసిద్ధత
- సిటీ సెంటర్ ఏర్పాటుకూ సహకారం
- నల్సార్ స్నాతకోత్సవంలో ముఖ్యమంత్రి కేసీఆర్




నల్సార్ స్నాతకోత్సవంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్

ఈనాడు, హైదరాబాద్: బంగారు తెలంగాణ కల సాకారానికి న్యాయం ఒక మార్గమని, అలాంటి న్యాయవిద్యనందించే ప్రధాన విద్యాసంస్థగా నల్సార్ కీలక పాత్ర పోషించాలని తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఆకాంక్షించారు. ఈ సవాలును విశ్వవిద్యాలయం స్వీకరిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. న్యాయ విజ్ఞానాన్ని వృత్తినిపుణులకే పరిమితం చేయకుండా సామాన్య పౌరులకు సైతం అందజేయాలన్నారు. మేడ్చల్ జిల్లా శామీర్‌పేటలో శనివారం జరిగిన నల్సార్ విశ్వవిద్యాలయం 15వ స్నాతకోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి స్నాతకోపన్యాసం చేస్తూ న్యాయవిద్యలో ప్రజలు, విద్యార్థులు, న్యాయవాదులను అన్నిరకాలుగా తీర్చిదిద్దడానికి అవసరమైన సహాయ సహకారాలను అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తెలంగాణలో న్యాయవిద్యను విస్తృతంగా అభివృద్ధి చేసి అనంతరం దేశానికి విస్తరింపజేయాలన్నారు. రాష్ట్రంలో దీన్ని ప్రారంభిస్తే దేశంలో ఇలాంటి కోర్సును ప్రారంభించిన మొదటి యూనివర్సిటీగా మార్గదర్శకంగా ఉంటుందన్నారు. ఇందులో 50 శాతం సీట్లను (మిగతా 2లో)



శనివారం శామీర్‌పేటలోని నల్సార్ యూనివర్సిటీ 15వ స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఎం కేసీఆర్‌కు స్వాగతం పలుకుతున్న అధ్యాపకులు




నల్సార్ యూనివర్సిటీలో స్నాతకోపన్యాసం చేస్తున్న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు. చిత్రంలో యూనివర్సిటీ చాన్స్‌లర్, ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్, వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఫైజాన్ ముస్తాఫా తదితరులు

# రాష్ట్ర ప్రగతికి నల్సార్ సహక

- తెలంగాణ న్యాయరంగ అభివృద్ధికి తోడ్పాటును అందించండి
- రాష్ట్రస్థాయిలో మూడేండ్ల ఎల్‌ఎల్‌బీ కోర్సును ప్రారంభించండి
- యూనివర్సిటీ స్నాతకోత్సవంలో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ప్రతిపాదనలు
- అందుకుతగ్గ నిధులు విడుదల చేస్తామని హామీ
- స్నాతకోపన్యాసం చేసిన తొలి సీఎంగా ఘనత
- విద్యార్థులకు పట్టాలు, బంగారు పతకాలు ప్రదానం





ఎల్‌ఎల్‌ఎం టాపర్లు నేహా అగర్వాల్, అరుణ్ స్టీఫెన్‌కు పతకాలు బహూకరిస్తున్న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

న్యాయవిద్య బోధన, పరిశోధనలో అంతర్జాతీయస్థాయిలో ప్రసిద్ధి చెందిన నల్సార్ యూనివర్సిటీ తన సేవలను తెలంగాణ అభ్యున్నతికి ఉపయోగించాలని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు కోరారు. న్యాయశాస్త్ర బోధన, న్యాయవాదులకు శిక్షణ, జ్యుడీషియల్ పోస్టుల పోటీ పరీక్షలకు శిక్షణ, పేదలకు న్యాయ సహాయం అందించే కేంద్రాలను తెలంగాణలో ఏర్పాటుచేయాలన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో సుశిక్షితులైన న్యాయవాదులను సిద్ధం చేసేందుకు తోడ్పాటును అందించాలని, ఈ విషయంలో వర్సిటీకి అవసరమైన ఆర్థిక, మౌలిక వసతులను పూర్తిస్థాయిలో యుద్ధప్రతిపాదికన కల్పిస్తామని హామీఇచ్చారు. శనివారం శామీర్‌పేటలోని నల్సార్ యూనివర్సిటీ 15వ స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ముఖ్యఅతిథిగా హాజరై, స్నాతకోపన్యాసం చేశారు. వర్సిటీ 15 ఏండ్ల చరిత్రలో స్నాతకోత్సవ ఉపన్యాసం చేసిన తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్‌కు గౌరవం దక్కింది. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ పలు ప్రతిపాదనలను యూనివర్సిటీ చాన్స్‌లర్, హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్, వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఫైజాన్ ముస్తాఫా ముందు ఉంచారు. నగరంలోని వర్సిటీ భవనం కొత్తరూపు కోసం నిధులు కేటాయించడంతోపాటు శామీర్‌పేటలోని వర్సిటీ ప్రాంగణానికి ఎదురుగా ఉన్న 22 ఎకరాల స్థలాన్ని యూనివర్సిటీకే అందిస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఈ స్థలాన్ని జ్యుడీషియల్ అకాడమీకి కేటాయించినందున, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఇతర న్యాయమూర్తుల అనుమతి తీసుకొన్న తర్వాత ఉత్తర్వులు వెలువరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. 22 ఎకరాల్లో అకాడమీ స్టాఫ్ కాలేజీ, హాస్టళ్లు, రీసెర్చ్‌సెంటర్ ఏర్పాటుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. తాను ప్రతిపాదించిన కొత్త కోర్సులు, శిక్షణ కార్యక్రమాలు, లీగల్ క్లినిక్‌ల ఏర్పాటుకు వీలైనంత త్వరగా అర్జెంట్ బేసిస్‌లో నిర్ణయం తీసుకుంటే తక్షణమే నిధుల విడుదలకు సిద్ధంగా ఉన్నట్టు సీఎం పేర్కొన్నారు. బంగారు తెలంగాణ సాధనలో సాధికారత కలిగిన పౌరులను తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా న్యాయరంగంలో సైతం తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిని సాధించేలా నల్సార్ యూనివర్సిటీ తోడ్పాటును అందించాలని కేసీఆర్ కోరారు. హైదరాబాద్‌లో మరిన్ని జాతీయస్థాయి విద్యాసంస్థలను నెలకొల్పాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని చెప్పారు. నల్సార్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాలో నిర్వహిస్తున్న ల్యాండ్ క్లినిక్‌ల పనితీరు బాగుందని అభినందించారు. తాము చదువుకునే రోజుల్లో న్యాయవిద్య మంచి ఆప్షన్‌గా చాలామంది గ్రాడ్యుయేట్లకు తోచలేదని, కానీ ప్రస్తుతం పరిస్థితులు మారాయని కేసీఆర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తులు జస్టిస్ ఎస్‌ఎం ఖాద్రీ, జస్టిస్ పీ వెంకట్రామిరెడ్డి, పార్లమెంట్ సభ్యులు మల్లారెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్, అడ్వకేట్ జనరల్ డీ ప్రకాశ్‌రెడ్డి, న్యాయశాఖ కార్యదర్శి వీ నిరంజన్ రావు, సీనియర్ అడ్వకేట్, ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, ప్రొఫెసర్


సాక్షి హైదరాబాద్ | ఆదివారం |
జూలై | 30 | 2017





శామీర్‌పేట్ మండలం నల్సార్ లా యూనివర్సిటీలోని జస్టిస్ సిటీ ప్రాంగణంలో శనివారం వర్సిటీ 15వ స్నాతకోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. సీఎం కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 216 మందికి పట్టాలు, ప్రతిభావంతులకు బంగారు పతకాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఇలా సందడి చేశారు.

– శామీర్‌పేట్ /మేడ్చల్‌రూరల్



THE HANS INDIA
HYDERABAD SUNDAY 30 JULY 2017



*Chief Minister K Chandrashekar Rao presenting certificate to a student at NALSAR University of Law Convocation in Hyderabad on Saturday*

# KCR urges NALSAR to spread wings

OUR BUREAU

**Hyderabad:** Chief Minister K Chandrashekar Rao has urged the NALSAR University of Law to introduce Certificate courses.

Delivering university's 15th Convocation Address at Justice City campus on Saturday, KCR said the university should expand its courses and programmes to other parts of the State.

The Chief Minister said although the university was yet to complete two decades of its establishment, it had secured a unique identity in law education across the country. More number of Excellence Centres should be established for promotion of higher studies.

**Delivering Convocation address, the Chief Minister promises to allot 22 acres of land to the University to enable to construct new buildings**

KCR also announced that the State government would allot another 22 acres of land to enable the university to construct new buildings. He also promised support in modernisation and upgradation of university campus. He asked the NALSAR University to be a partner in turning the dream of 'Bangaru (Golden) Telangana' into a reality.

Earlier, the Chief Minister gave gold medals to 49 students for various achievements.

Acting Chief Justice of High Court of Judicature at Hyderabad and NALSAR Chancellor Justice Ramesh Ranganathan and the Chief Minister conferred degrees and diplomas on the 406 successful candidates in PhD, LLM, LLB, MBA and Postgraduate as well as postgraduate diploma programmes.

NALSAR Vice-Chancellor Prof Faizan Mustafa, Registrar Prof Bala Kishta Reddy and other senior officials were also present.

ఆదివారం జులై 30, 2017 ఈనాడు

# 'బంగారు తెలంగాణ'కు న్యాయ మార్గం

(మొదటి పేజీ తరువాయి)


తెలంగాణ నివాసితులకు ఇవ్వాలని, ఈ కోర్సుకు పూర్తి ఆర్థిక సాయాన్ని రాష్ట్రప్రభుత్వం అందిస్తుందన్నారు.

## బార్-ఎట్-లాతో నైపుణ్యం పెంచాలి

జడ్జిల విద్యావసరాలకు అనుగుణంగా శిక్షణ ఇవ్వడానికి జ్యుడిషియల్ అకాడమీ ఉందని, అయితే న్యాయవాదులు తమ విద్యార్హతలను పెంచుకోవడానికి అవసరమైన కార్యక్రమాలు దేశంలో లేవని సీఎం తెలిపారు. అందుకు వీలుగా బార్-ఎట్-లా కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ఈ యూనివర్సిటీ అనువైనదని అభిప్రాయపడ్డారు. జడ్జిలు, ఇతర ఉన్నత న్యాయసర్వీసు పరీక్షల్లో పాల్గొనదలచినవారికి శిక్షణ ఇవ్వడానికి సిటీ సెంటర్ (నగర ప్రాంగణం) అవసరమన్నారు. ప్రస్తుత భవనం పాతదై శిథిలావస్థలో ఉందని, దీనికి కావాల్సిన ఏర్పాట్లను ప్రభుత్వం చేస్తుందని ప్రతిపాదించారు. శిక్షణ ఇచ్చే బాధ్యతను యూనివర్సిటీ తీసుకోవాలన్నారు.

## అన్ని విధాలా ప్రభుత్వ సహకారం

ఉమ్మడి రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి, ఇతర న్యాయమూర్తుల సహకారంతో ఎదురుగా జ్యుడిషియల్ అకాడమీకి చెందిన 22 ఎకరాల భూమిని నల్సార్ యూనివర్సిటీకి కేటాయించే ఉద్దేశం ప్రభుత్వానికి ఉందని కేసీఆర్ పేర్కొన్నారు. ఇందులో కళాశాల, వసతి గృహాలు, పరిశోధన కేంద్రాల నిర్మాణానికి సాయం చేస్తామన్నారు. ఇందుకు అవసరమైన నిధులను కేటాయిస్తామని హామీ ఇచ్చారు. వరంగల్‌లో భూ వివాదాల పరిష్కారంలో నల్సార్ ల్యాండ్ క్లినిక్ కీలకపాత్ర పోషించిన విషయం తన దృష్టిలో ఉందన్నారు. యూనివర్సిటీ క్లినిక్ కార్యక్రమాల ద్వారా వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ప్రభుత్వం, న్యాయసేవాధికార సంస్థలు తోడ్పాటునందిస్తాయన్నారు. న్యాయసేవాధికార చట్టం కింద సర్టిఫికెట్ కోర్సుల నిర్వహణను పరిశీలించాలని కోరారు. రెండు దశాబ్దాల్లోపే న్యాయవిద్య ప్రమాణాలను పెంచడంలో యూనివర్సిటీ ఖ్యాతి పొందిందని ప్రశంసించారు. ఉన్నత విద్యలో మరిన్ని నైపుణ్య కేంద్రాలను ప్రారంభించేందుకు తమ ప్రభుత్వం పట్టుదలతో ఉందన్నారు. గతంలో కళాశాలల్లో న్యాయవిద్యను మంచి ప్రత్యామ్నాయంగా చూడలేదని, ప్రస్తుతం నల్సార్ వంటి యూనివర్సిటీల వల్ల ఇందులో మార్పు వచ్చిందన్నారు. యూనివర్సిటీ ఇప్పటికే జాతీయ స్థాయిలో ఖ్యాతి పొందిందని, దీన్ని మరింత పెంచుకోవాలని ఆకాంక్షించారు. సామాజిక సంక్షేమం, అభివృద్ధిలో ప్రభుత్వ సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని, కొత్తగా ఏర్పాటైన రాష్ట్రంలో మన విద్యా సంస్థలు బాధ్యతలు స్వీకరించాలన్నారు. పట్టాలు అందుకుంటున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.



15 బంగారు పతకాలు సాధించిన విద్యార్థి రాహుల్ మహంతిని అభినందిస్తున్న సీఎం కేసీఆర్. చిత్రంలో ఉమ్మడి హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి, నల్సార్ విశ్వవిద్యాలయం కులపతి జస్టిస్ రమేశ్ రంగనాథన్

స్నాతకోత్సవ కార్యక్రమాన్ని ఛాన్స్‌లర్, ఉమ్మడి హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్ ప్రారంభించి, విద్యార్థులకు పట్టాలను, బంగారు పతకాలను అందజేశారు. వైస్‌ఛాన్స్‌లర్ ఫైజాన్ ముస్తఫా యూనివర్సిటీ ప్రగతి నివేదికను వెల్లడిస్తూ యూనివర్సిటీలో పలు కొత్త కోర్సులను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. యూనివర్సిటీ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో పలు రంగాల్లో పోటీ పడి విజేతలుగా నిలిచారన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల్లో కొత్త చట్టాల రూపకల్పనకు యూనివర్సిటీ సహకారం అందిస్తోందన్నారు. తెలంగాణలో భూమికి సంబంధించిన 112 చట్టాలను సమీక్షించి సిఫారసులు చేసిందన్నారు. కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఎస్.ఎస్.ఎం.ఖాద్రి, జస్టిస్ పి.వి.రెడ్డితోపాటు పలువురు హైకోర్టు న్యాయమూర్తులు, మాజీ న్యాయమూర్తులు, నల్సార్ రిజిస్ట్రార్ వి.బాలకృష్ణారెడ్డి, ఎంపీ మల్లారెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో నల్సార్ ప్రచురించిన పుస్తకాలను ఆవిష్కరించారు.

# Land for Nalsar soon

## CM wants law university to start LLB course with 50% seats reserved for TS students

CITY BUREAU
HYDERABAD



GOOD LUCK: *Chief Minister K Chandrashekhar Rao addressing the 15th Annual Convocation of Nalsar in Shamirpet on Saturday.*

The Telangana government intends to allot 22 acres to Nalsar University of Law at Shamirpet for setting up additional infrastructure — staff college, hostels and research centres — Chief Minister K Chandrashekhar Rao said on Saturday.

Addresing the 15th Annual Convocation of Nalsar, Rao said the land opposite the university is with the Judicial Academy, and the government — with the cooperation of the Chief Justice of High Court — will provide the land to the university. He also assured the university of assisting it with the construction of an academic staff college, hostels and research centres.

"The State government is committed to sanction further grants to the university to take up these programmes at the earliest and complete them on an urgent basis," Rao said. He asked the university to undertake an extensive legal education programme in Telangana and extend it to other parts of the country.

Rao also asked it to start a three-year state-of-the-art LLB programme with 50 per cent seats reserved for students from Telangana and said the course will be fully financed. "Let Nalsar become the first law university in the country to start a three-year LLB programme," he said.

(SEE PAGES 2, 3)

SUNDAY TIMES OF INDIA, HYDERABAD
JULY 30, 2017

# 15th Nalsar convocation held, KCR allocates 22 acres to law university

Pix: TOI





Chief minister K Chandrasekhar Rao during the 15th annual convocation at Nalsar varsity on Saturday

TIMES NEWS NETWORK

**Hyderabad:** The Telangana government has decided to allot 22 acres to Nalsar University of Law for construction of an academic staff college, hostels and research centres, said chief minister K Chandrasekhar Rao during the university's 15th annual convocation ceremony on Saturday.

In his address to students, Rao said that the land will be allotted opposite Nalsar in Shamirpet. "Along with the additional land in Shamirpet and the building we have already allotted in the city, the state government is committed to sanction further grants to the university to take up these programmes at the earliest and complete them on an urgent basis," the CM said.

KCR urged the university authorities to offer coaching to aspirants of civil judge and higher judicial service examinations. He also appealed to the university to introduce a three-year LLB programme with 50 per cent seats reserved for students from Telangana. "While there is a judicial academy to address the educational needs of judges, no such continuing education programme is available anywhere in the country for lawyers. It would be appropriate for the university to launch a bar-at-law programme for lawyers who wish to upgrade their educational qualifications," he said.

A total of 406 students were awarded degrees during the convocation ceremony, of which 190 received the degree in absentia. This year, the highest number of students were awarded degree in post graduate diploma in patents law, 111. This was followed by BA LLB at 73 and LLM (master of laws) at 57.

The university also awarded gold medals to 48 students. Rahul Mohanty, a BA LLB student, secured 13 gold medals, highest in the 2016-17 batch. "I was always keen on practising law. Watching debates inspired me to become a lawyer. With increasing number of financial defaulters, I want to specialise in insolvency law," said Mohanty, who is currently working with a law firm in New Delhi.

Highlighting the university's achievements during the 2016-17 academic year, Faizan Mustafa, Nalsar VC, said, "We have started an integrated LLM, Ph D programme, in the current academic year, which is fully funded. This is to attract motivated graduates towards careers in teaching and research. We are the first National Law University in India that will admit BA LLB graduates directly into a doctoral programme."

# Government to allot 22 acres to Nalsar University

## Chief Minister asks varsity to start three-year L.L.B course with 50% quota for native students

SPECIAL CORRESPONDENT
HYDERABAD

Chief Minister K.Chandrasekhar Rao has announced that the Telangana government intended to allot 22 acres of land to the Nalsar University of Law at Shamirpet, for the construction of academic staff college, hostel buildings, research centres and other facilities.

The promised land opposite to where the university exists, is presently in the possession of Judicial Academy, Mr.Rao said, and promised assistance for construction of the facilities. He delivered his address as the chief guest at the 15th annual convocation of the university here on Saturday.

He urged the university to start a three-year L.L.B. programme with 50 per cent quota for Telangana residents, and promised to fully finance the course on behalf of the State government.

Reminding the university, the importance of directly contributing to the local communities besides engaging with national and global developments, Mr. Rao also requested the university authorities to undertake extensive legal education programme in Telangana before extending it to other parts of the country.

It would be appropriate for the university to launch a Bar-at-Law programme for practising lawyers, and shorter continuing education courses for others, Mr.Rao said, and wished for the first such course to be started in Telangana.

City campus should also offer coaching to the aspirants of civil judge and higher judicial service examinations, he mentioned and took note of the fact that the city campus building needed renovation and refurbishment.

Mr. Rao commended the Nalsar's land clinic's work in Warangal district, and wished for similar programmes at the Shamirpet campus and city office for people to access government legal aid schemes.





Students of Nalsar University of Law celebrating their passingout during the 15th annual convocation in Hyderabad on Saturday. ▪NAGARA GOPAL

A total of 406 candidates graduated from the university in various courses, including B.A., L.L.B. (Hons), LL.M., M.B.A., Ph.D. and others.

Of them, 216 students were awarded the degree at the convocation.

A total of 48 gold medals were given away to students for their achievements in different streams.

Vice-Chancellor Faizan Mustafa, in his welcome address and university report, announced that the university is going to host the 78th session of the Institut De Droit International (Institute of International Law) between September 3 and 10. This is only second time this conference is being held in Asia an four time outside Europe.

He spoke about the university's collaboration with the Telangana government in revising various legislations, and organising workshops.

High Court Chief Justice and Chancellor of the university Ramesh Ranganathan conferred the degrees on the graduating students, while Mr.Rao, along with former Supreme Court judges S.S.M. Quadri and P.V.Reddi presented the gold medals.

# Student gets 13 gold medals



Chief Minister K.Chandrasekhar Rao, Acting Chief Justice of the High Court of Judicature at Hyderabad Ramesh Ranganathan and Vice-Chancellor of Nalsar University of Law Faizan Mustafa presenting gold medals to Rahul Mohanty. ▪NAGARA GOPAL

SPECIAL CORRESPONDENT
HYDERABAD

For Rahul Mohanty, it was a bumper crop of gold on Saturday, on the 15th annual convocation ceremony of the Nalsar University of Law.

The lawyer from Kendrapara of Orissa has stood the winner of a total of 13 gold medals-- 11 exclusive and two shared. They constituted more than a quarter of the 48 medals awarded on the day! Rahul, graduating from the university in its B.A., L.L.B. (Hons.) course, was the winner of gold medals instituted by various senior advocates, trusts and companies, for his overall excellence, and for being the best student in Intellectual Property Law, Law of Contracts, Law and Poverty, Administrative Law, Company Law, and others.

Speaking to media, Mr.Mohanty who is already working with a law firm in Delhi, said he was keen on practising law, not just to make money, but make life easier for people. He named 'insolvency related cases' as his area of interest. Though both his parents are doctors in government hospitals, he had always been a Humanities person, as he had been a frequent visitor to courts along with his mother, who appeared as state witness in various cases. Shreenath A.Khemka, Pranahita Srinivas, and Srimukundan R. were among others who won multiple golds.

సాక్షి
ఆదివారం 30-7-2017

# స్వతంత్రంగా లా కోర్సును ప్రారంభించండి

## నల్సార్ యూనివర్సిటీని కోరిన సీఎం కేసీఆర్

- మూడేళ్ల ఈ కోర్సుకు ప్రభుత్వమే పూర్తి ఆర్థిక సాయం అందిస్తుంది
- వర్సిటీ 15వ స్నాతకోత్సవంలో ప్రసంగించిన ముఖ్యమంత్రి

సాక్షి, హైదరాబాద్: జాతీయ ఉమ్మడి ప్రవేశ పరీక్ష (సీఎల్ఏటీ)తో సంబంధం లేకుండా స్వతంత్రంగా మూడేళ్ల లా కోర్సును ప్రారంభించాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయాన్ని కోరారు. తద్వారా దేశంలోనే ఈ కోర్సును ప్రారంభించిన మొదటి వర్సిటీ నల్సారే అవుతుందన్నారు. ఈ మూడేళ్ల ఎల్ఎల్బీ కోర్సులో 50% సీట్లను తెలంగాణ వాసులకే కేటాయించాలన్నారు. ఈ కోర్సుకు ప్రభుత్వమే పూర్తి ఆర్థికసాయాన్ని అందిస్తుందన్నారు. శనివారం హైదరాబాద్‌కు సమీపంలోని శామీర్‌పేటవద్ద ఉన్న నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం 15వ స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఎం కేసీఆర్ ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు.1998లో నల్సార్ ఏర్పాటైన నాటినుంచి స్నాతకోవత్సంలో ప్రసంగించిన తొలి సీఎంగా ఘనతను కేసీఆర్ దక్కించుకున్నారు.

**న్యాయవాదులకూ నైపుణ్యం..**

న్యాయాధికారులు, న్యాయమూర్తులు నైపుణ్యాలను పెంచుకునేందుకు జ్యుడీషియల్ అకాడమీ ఉందని, నాయ్యవాదులకు మాత్రం దేశంలో ఎక్కడా కూడా అటువంటి సదుపాయం లేదన్నారు. న్యాయవాదుల కోసం 'బార్-ఎట్-లా'కోర్సును ప్రారంభించాలని నల్సార్‌ను కోరారు. తద్వారా న్యాయవాదులకు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకునే అవకాశం ఉంటుందన్నారు. అకడమిక్ స్టాఫ్ కాలేజీ, హాస్టళ్లు, పరిశోధనా కేంద్రాల నిర్మాణం కోసం నల్సార్ వర్సిటీ ఎదురుగా ఉన్న 22 ఎకరాల భూమిని కేటాయిస్తామని, ఈ విషయంలో హైకోర్టుతో సంప్రదింపులు జరుపుతామన్నారు. వర్సిటీ కోసం నిధులను కేటాయించేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. ఉన్నత విద్యలో జాతీయస్థాయి అత్యుత్తమ కేంద్రాలను ఏర్పాటు చేసేం దుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని కేసీఆర్ తెలిపారు. తమది కొత్త రాష్ట్రమని, ఈ రాష్ట్రంలోని విద్యా సంస్థలపై కీలక బాధ్యతలు ఉన్నాయని అన్నారు.

**ల్యాండ్ క్లినిక్‌ల పనితీరు అద్భుతం...**

వరంగల్ జిల్లాలో నల్సార్ ఆధ్వర్యంలో జరిగిన ల్యాండ్ క్లినిక్‌లు భూ వివాదాలకు పరిష్కారం చూపడంలో అత్యద్భుత పనితీరును చూపాయని కేసీఆర్ అన్నారు. వెనుకబడిన తరగతుల కోసం ప్రభుత్వం అనేక పథకాలను ప్రారంభించిందని, ఆ వర్గాలు ఈ పథకాల ద్వారా లబ్ధి పొందడం పూర్తిస్థాయిలో జరగడం లేదన్నారు. నల్సార్ వర్సిటీ తమ ల్యాండ్ క్లినిక్‌ల ద్వారా ప్రభుత్వ పథకాల నుంచి లబ్ధి పొందేందుకు, వివాదాల పరిష్కారానికి ప్రజలకు సాయం చేయాలని కోరారు. తన బంగారు తెలంగాణ స్వప్నం సాకారం కావడంలో నల్సార్ కీలక భూమిక పోషించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి, నల్సార్ చాన్సలర్ జస్టిస్ రమేశ్ రంగనాథన్, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తులు జస్టిస్ ఎస్.ఎం.ఖాద్రీ, జస్టిస్ పి.వెంకటరామారెడ్డి, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు మల్లారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, నల్సార్ వైస్ చాన్సలర్ ఫైజన్ ముస్తఫా, రిజిస్ట్రార్ వి.బాలకృష్ణారెడ్డి, పలువురు న్యాయమూర్తులు, బార్ కౌన్సిల్ సభ్యులు, ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, మేడ్చల్ జిల్లా గ్రంథాలయాల చైర్మన్ భాస్కర్‌యాదవ్, ఎంపీపీల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వివిధ కోర్సుల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు సీఎం కేసీఆర్ స్వర్ణ పతకాలను అందచేశారు. అత్యుత్తమ ప్రతిభ చూపిన రాహుల్ మహంతి అనే విద్యార్థి ఏకంగా 11 బంగారు పతకాలు సాధించారు.



శనివారం నల్సార్ వర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమంలో 11 బంగారు పతకాలు సాధించిన విద్యార్థి రాహుల్ మహంతిని అభినందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్

### సామాన్యులకూ విజ్ఞానం అందించండి..

న్యాయవాద వృత్తిని స్వీకరించే వృత్తి నిపుణులకే విద్యా కార్యక్రమాలను పరిమితం చేయవద్దని సీఎం కేసీఆర్ వర్సిటీని కోరారు. సామాన్యులకు సైతం న్యాయ విజ్ఞానాన్ని అందించాలని, తద్వారా వారికీ, సమాజానికీ మంచి జరుగుతుందన్నారు. హైదరాబాద్ సిటీ క్యాంపస్‌లో సివిల్ జడ్జి పోస్టులకు, ఉన్నత న్యాయ సర్వీసుల పరీక్షలకు సిద్ధమయ్యే ఔత్సాహికులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సిటీ క్యాంపస్ పాతబడిపోయిందని, దానికి మరమ్మతులు చేసి పునరుద్ధరించాల్సి ఉందన్నారు. సిటీ క్యాంపస్ విషయంలోనూ అవసరమైన సహాయం అందించేందుకు ప్రభుత్వం ఎప్పు డూ సిద్ధంగా ఉందన్నారు.